# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 21 నవంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## కేటీఆర్ కు ఊచలు తప్పవు.









ప్రజా గొంతుక డెస్క్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు, పూజలు చేయనున్నారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామిని సీఎం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వేములవాడలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. మిస్మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. తమ మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షిస్తారని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేటీఆర్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించే భూమికి రైతులకు రెండు రెట్ల పరిహారం ఇస్తామన్నారు. భూములు తీసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా పరిహారం ఇవ్వకుండా తప్పించుకోమన్నారు. భూమి మార్కెట్ రూ. 10 లక్షలు ఉంటే రూ.30 లక్షల పరిహారం ఇస్తామన్నారు. నష్ట పరిహారం ఎక్కువ ఇస్తే భూయజమానులు తమ భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తారన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ చేయాల్సిందేనన్నారు. తెలంగాణకు పరిశ్రమలు వద్దని బీఆర్ఎస్ కోరుకుంటుందా అని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉంటూ కుట్రలు చేశారంటూ కేటీఆర్పై రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సక్రమంగా పరిహారం ఇవ్వలేదన్నారు. కుట్రలు చేసిన కేటీఆర్ ఊచలు లెక్కపెడతారంటూ హెచ్చరించారు. కేటీఆర్ చేసిన కుట్రలను గమనిస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. ఎంత ఎగురుతావో ఎగురంటూ చురకలంటించారు. కేటీఆర్ తన వైఖరి మార్చుకోవాలని రేవంత్ పరోక్షంగా సూచించారు.



## స్టీల్ ప్లాంట్ అంటే

### కొబ్బరి కాయలు కొట్టే ప్రాజెక్టా?

ప్రజా గొంతుక డెస్క్ కడప స్టీల్ ప్లాంట్ అంటే కొబ్బరికాయలు కొట్టే ప్రాజెక్టుగా మారిపోయిందని ఏపీసీసీ చీఫ్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారం మారిన ప్రతిసారీ నూతన ముఖ్యమంత్రి టెంకాయ కొట్టడం ఆనవాయితీ అయిపోయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై, వైఎస్ విజయలక్ష్మిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతూ వేధింపులకు గురి చేసే వారిని కఠినంగా శిక్షించాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత, వైఎస్ విజయలక్ష్మి, తనపైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. తమ అందరిపై అవినాష్ రెడ్డే పోస్టులు పెట్టించారని పోలీసులు నిర్ధారణకు వచ్చారని.. అలాంటప్పుడు అతన్ని ఎందుకు విచారించడం లేదు, అరెస్టు చేయడం లేదంటూ ఆమె ప్రశ్నించారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాల్సిందే అంటూ డిమాండ్ చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కోసం కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట షర్మిల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె వినూత్న నిరసన చేపట్టారు. కడప స్టీల్ ప్లాంట్ అంటే కొబ్బరికాయలు కొట్టే ప్రాజెక్టు అంటూ కొబ్బరికాయలతో కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగారు.ఏపీసీసీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ.. “సోషల్ మీడియా సైకో వర్రా రవీందర్ రెడ్డి కేసులో ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి విచారణ చేయాలి. రవీందర్ రెడ్డిపై కడప జిల్లాలో నేను కేసు పెట్టినా, పెట్టకపోయినా పోలీసులు విచారణ కొనసాగించాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది ఎవరో వాటిని పెట్టించింది ఎవరో పోలీసులు నిగ్గు తేల్చాలి. సజ్జల భార్గవరెడ్డి అనే వ్యక్తి దీనికంతటికీ మూల కారణం. అతన్ని పోలీసుల ఎందుకు అరెస్టు చేయలేదు. సజ్జల భార్గవరెడ్డిని, అవినాష్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఎన్డీయే ప్రభుత్వం చొరవ చూపాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉక్కు పరిశ్రమ కోసం రెండుసార్లు టెంకాయ కొట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఉక్కు పరిశ్రమపై దృష్టి పెట్టాలి. జిల్లాలో ఉక్కు పరిశ్రమ కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## సైబరాబాద్లో బిగ్ స్కాం..

### రూ.300 కోట్లతో బోర్డు తిప్పేసిన సంస్థ




ప్రజా గొంతుక డెస్క్ సైబరాబాద్ పరిధిలో భారీ స్కాం వెలుగుచూసింది. రూ.300 కోట్లు కొల్లగొట్టి బోర్డు తిప్పేసింది ఓ సంస్థ. కూకట్పల్లి కేంద్రంగా 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ పేరుతో బడా మోసానికి పాల్పడింది. ఈ మోసంలో 3600 మంది బాధితులు చిక్కుకుపోయారు. తమ కంపెనీలో 8 లక్షల 8 వేల రూపాయలు కనీస పెట్టుబడిగా పెట్టి.. రెండు గుంటల స్థలాన్ని కొనుగోలు చేస్తే, 25 నెలల పాటు ప్రతి నెలా 4 శాతం చొప్పున అంటే నెలకు రూ.32 వేలు చెల్లిస్తామని జోరుగా ప్రచారం చేశారు. అంతేకాకుండా.. ఈ స్కీమ్లో మరెవరినైనా చేర్పించినా వారికి 25 నెలల పాటు ప్రతి నెలా రూ.7200 చొప్పున చెల్లిస్తామని ఆశ చూపింది 12 వెల్త్ సంస్థ.ఇదేగాక.. డబుల్ గోల్డ్ స్కీమ్లో కనీసం రూ.4 లక్షలు పెట్టుబడి పెడితే 12 నెలల తరువాత రూ.8 లక్షల విలువ చేసే స్విట్జర్లాండ్ గోల్డ్ బిస్కెట్ ఇస్తామని ట్రాప్ చేశారు. అంతేకాకుండా.. గోల్డ్ చిట్ స్కీమ్ పేరుతో మరో వల వేశారు. 5 లక్షల రూపాయలను 20 నెలల పాటు పెట్టుబడిగా పెడితే 19 నెలల పాటు నెలకు 15 వేల చొప్పున ప్రతి నెలా చెల్లిస్తామని.. 20వ నెల మరో 15 వేలు అదనంగా చెల్లిస్తామని నమ్మించారు కేటుగాళ్లు. ఈ క్రమంలో 3600 మంది బాధితులు పెట్టుబడి పెట్టి మోసపోయారు.తాము మోసపోయామని తెలుసుకుని సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు బాధితులు. ఈ క్రమంలో.. 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై.లి. ఎండీ కలిదిండి పవన్ కుమార్ సహా మొత్తం 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు పోలీసులు. 12 వెల్త్ అనుచరులు కొందరు అరాచకాలకు దిగారు. పోలీసులను ఆశ్రయించిన బాధితులను భయాందోళనకు గురి చేస్తూ అరాచకాలు చేశారు. కంప్లైంట్ చేస్తే డబ్బులు ఇవ్వమంటూ బెదిరించారు. ప్రస్తుతం వల్లభనేని రవికుమార్ చౌదరి, కాకర్ల గిరిబాబు పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.




## ఏపీలో భారీగా పెట్టుబడులు..

### వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు..!

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో భారీగా పెట్టుబడులు.. వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో చంద్రబాబు సర్కార్ ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో.. మంగళవారం సచివాలయంలో అత్యంత కీలకమైన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ఈ ఎస్ఐపిబి తొలి సమావేశంలో 33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 10 కంపెనీలకు ఆమోదం తెలిపింది.ఏపీలో భారీగా పెట్టుబడులు.. వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో చంద్రబాబు సర్కార్ ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో.. మంగళవారం సచివాలయంలో అత్యంత కీలకమైన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ఈ ఎస్ఐపిబి తొలి సమావేశంలో 33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 10 కంపెనీలకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా భారీ పరిశ్రమలకు భూముల కోసం ల్యాండ్ పూలింగ్ విధానం చేపట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలకు భూములు ఇచ్చే వారికి స్కిల్ డెవల్మెంట్ ద్వారా అదే సంస్థలో ఉద్యోగ, ఉపాధి కల్పించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను సాకారం చేసేలా ఒప్పందాలను నిత్యం ట్రాక్ చేయాలని సిఎం సూచించారు.పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 5 సంవత్సరాలు పెట్టుబడులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా గత ప్రభుత్వ తీరుతో వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ప్రభుత్వ టెర్రిరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని సిఎం గుర్తుచేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సిఎం అన్నారు.




## నవ్య జిరాక్స్ సెంటర్ ప్రారంభం.

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక రైల్వే గేటు ప్రక్కన ఉన్నటువంటి సిఐటియు ఆఫీసు నందు నవ్య జిరాక్స్ సెంటర్ మరియు లామినేషన్ కేంద్రాన్ని బుధవారం మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ మరియు సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు కలిసి ప్రారంభించారు. జిరాక్స్ సెంటర్ ఓనర్ ఉప్పర శ్రీను మాట్లాడుతూ బోనకల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ జిరాక్స్ మరియు లామినేషన్ సెంటర్ ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నెంబర్ తెల్లాకుల శ్రీనివాస్ రావు ఎమ్మార్పీఎస్ నాయకులు తాటికొండ వెంకట రత్నం, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రావట్ల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మాదిగలకు హెూం మంత్రి పదవి ఇవ్వాలి

## చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 20 నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా ఏ ప్రభుత్వాలు చేయని మోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తుంది అందుకే తక్షణమే మాదిగలకు హెూం మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. అదేవిధంగా ఆగస్టు 01 వ తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును ప్రతి రాష్ట్రం అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఈ విద్యా సంవత్సరంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ప్రతి మాదిగ బిడ్డకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కమిషన్ తో కాలయాపన చేయకుండా మాదిగలను మోసం చేయాలని చూస్తే వచ్చే స్థానిక పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడానికి పార్టీలకతీతంగా ప్రతి మాదిగ బిడ్డ సిద్ధంగా ఉండాలని అవసరమైతే తెలంగాణలో ప్రతి పార్టీలో ఉన్నటువంటి మాదిగ ప్రజా ప్రతినిధులు మరియు వివిధ పదవులలో ఉన్న ప్రతి కార్యకర్త రాజీనామాలకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.లేకపోతే భవిష్యత్తులో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశానికి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సమావేశంలో నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ , నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ , నాయకులు బొంగరాల రంజిత్ , మామిడి రాహుల్ , భూతం సాయి కిరణ్ , కటికల కళ్యాణ్ ,కటికల రవీందర్ , నవీన్ , పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మెదక్ జిల్లా అకాడమిక్ సెల్ ఎన్నిక ఏకగ్రీవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 20:



తపస్ అకాడమిక్ సెల్ మెదక్ జిల్లా కన్వీనర్ గా పంతంగి శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి, హవేలీ ఘనపూర్ మండలం.కో కన్వీనర్ గా పి. పోచయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతన్ శెట్టిపల్లి, కొల్చారం మండలం గార్లు ఎన్నికైనట్లు మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## పుస్తె మెట్టెలు అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిలుట్ల గ్రామానికి చెందిన ఇరాన్ రాజు నూతన దంపతులకు పుస్తె మెట్టెలు బహూకరించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పిలుట్ల గ్రామానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవ చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ ఉప అధ్యక్షుడు పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేష్, ముంద్రాతి బుచ్చి బాలేష్, బొంమిడాల మురళి, దొడ్లే అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రను జయప్రదం చేయండి

జోగు అంజన్న వలిగొండ నవంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి.

ఈనెల 27 28.న విజయ్ సంకల్ప మహా పాదయాత్రను..కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప మహా పాదయాత్ర లో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం , జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, బత్తిని రవీందర్, ఎక్కలదేవి శ్రీనివాస్, పుసునూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సత్తయ్య గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు సత్తయ్య గౌడ్ అనారోగ్యం కారణంగా మరణించారు.మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారి పార్థీవ దేహాన్నికి పూలమాల వేసి సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, తొర్పునూరి రవి, చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 20
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల మండలం

నేను ఎలాంటి మత్తు పదార్థములను ఉపయోగించను మరియు వాటి అమ్మకం రవాణా మరియు తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా గాని పరోక్షంగాకానీ పాలు పంచుకొను నేను పై విషయంలో నా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు నా వంతు కృషి చేస్తాను. ఇంటర్నెట్ మధ్యమాన్ని వ్యక్తిగత మరియు సామాజిక వికాసానికి ఉపయోగిస్తాను.నేను నా తోటి విద్యార్థులను ఎలాంటి హింసకు గురి చేయను.ప్రతి ఒక్కరి వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాను.పిల్లలపై లైంగిక వేధింపులు నేరం అని భావిస్తున్నాను.నేను ఇలాంటి విషయాల పట్ల ఎల్లప్పుడు బాధ్యతగా వ్యవహరిస్తానని నా కుటుంబం పాఠశాల సమాజం తెలంగాణ రాష్ట్రం నా మాతృభూమి భారతదేశం గర్వించేల ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాము. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్,కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ పై దాడి నీచమైన చర్య ..

బోల్లమల్ల నర్సింగ రావు
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




జర్నలిస్టులపై దాడి చేయడం నీచమైన చర్య అని దిశ దిన పత్రికలో ఓ నిర్మాణ సంస్థపై వాస్తవ కథనాలు ప్రచురించిన దుండిగల్ దిశ విలేకరి పై దాడిని కండిస్తున్నట్లు మాల మహానాడు సెక్రటరీ జనరల్ బోల్లమల్ల నర్సింగ రావు మాల తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారినా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు.దుండిగల్ లో దిశ విలేకరి మద్దయ్య పై సిబ్బంది తోపాటు కొందరు అగ్రకులాల వారిని పురిగొల్పి చేసిన దాడిని దళిత హక్కుల పోరాట సమితి దృష్టికి తీసుకెళ్లి త్వరలో దళిత సంఘాల ఐక్యతతో రాస్తా రోకోలు,ధర్నాలు నిర్వహిస్తున్నట్లు హెచ్చరించారు.సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు.దళిత విలేకరిపై చేసిన దాడిని మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరుపు కండిస్తున్నామని దాడు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్ష పడే చూడాలని పోలీస్లకు విజ్ఞప్తి చేశారు.బౌరంపేట,డి.పోచంపల్లి పరిధిలోఅక్రమ నిర్మాణాలు చేపడితే వాస్తవ కథనాలు రాయడం తప్పా అని అన్నారు.మండలం మేజిస్ట్రేట్ అయిన తహసీల్దారు,అధికారుల సమక్షంలో దళితులపై దాడులు నిర్వహించడం క్షమించరాని నెరమన్నారు.అటువంటి వారిని న్యాయ స్థానం కఠినంగా శిక్షించాలన్నారు.త్వరలో బాధితుని తరుపున న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

/వెన్ రెడ్డి రాజు మున్సిపల్ చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కలిమెకొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కమ్యూనికేషన్ తో కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వాన్ని నుంచి తీసుకున్నటువంటి నిర్ణయాలను ముఖ్య సమాచారాలను ప్రజలకు చేరవేస్తూ పనిచేస్తారు. మీడియా మిత్రులు వివిధ సందర్భాల్లో ముఖ్యపాత్ర వహిస్తారు.అధికారులతో, రాజకీయ నాయకులతో స్నేహశీలిగా మృధుస్వభావంతో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడతారుపాత్రికేయ మిత్రులకు ఇంటి స్థలాలు అలాగే చౌటుప్పలలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం సహరించాలని మీడియా మిత్రులు కోరడంతో చైర్మన్ స్పందించిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు మరియు వారు అడిగిన ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేపిస్తానని అన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 20



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ నిడమనూరు నవంబర్ 23 ఎన్జీ కాలేజ్ 3 గంటలకి నల్గొండ లో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పోలే రవి ఎస్సీ, సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, బొజ్జ పుల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు..నిడమనూరు మండలంలోని మాదిగ పెద్దల సన్నద్ధం సమావేశం నిర్వహించడమైనదిఏబిసిడి వర్గీకరణకు మద్దతుగా కొండేటి మల్లయ్య టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలహా సూచనల మేరకు. పార్టీలకతీతంగా మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ వర్గాల ప్రముఖులు ఉద్యోగులు ప్రతి మాదిగ జాతి బిడ్డ పాల్గొనబోయే ఈ కార్యక్రమాన్ని చిరకాల మాదిగల కల అయిన ఏ బి సి డి వర్గీకరణ విజయవంతం చేసుకోవాలని ఉద్యోగులు మేధావులు కవులు కళాకారులు విద్యార్థులు, వారి కుటుంబాలు కదలి రావాలని పిలుపునిస్తున్న సందర్భం ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ సీనియర్నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఎమ్మార్పీఎస్,ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు మాచర్ల సైదులు మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ పి నల్గొండ జిల్లా అధ్యక్షులు , ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ నకరికంటి సైదులు. కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ బొజ్జ చిన్న మాదిగ, మోసాల శ్రీను చిత్రం మల్లయ్య వింజమూరు ప్రభాకర్ మాతంగి సిద్దయ్య ఆలంపల్లి మైసయ్య జిల్లా పెద్దలు,తరి ఏడుకొండలు మాదిగ. ఆకారం వెంకి మాదిగ,మాసారం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# వలిమా వేడుకలో పాల్గొన్న దస్తావేజు లేఖరులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నిడమనూరు:నవంబర్:20







నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు వాస్తవ్యులు అయినటువంటి షేక్ గాలిబ్ అజహర్ యొక్క వలిమా డిన్నర్ లో పాల్గొన్న నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది మరియు దస్తావేజు లేఖరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ దేవానంద్,సరికొండ మహేంద్ర నాథ్,దరంసింగ్ నాయక్,వంశి క్రిష్ణ, వీరపల్లి శ్రీనివాస్,యం డి ఉస్మాన్,యం ప్రసాద్,యం డి ఫయాజ్,అందుగుల విజయ్,మంగా నాయక్, వినయ్,షేక్ జహంగీర్ బాబా, చింతకుంట్ల గోపాల్ రెడ్డి,షేక్ షాకీర్,యండి అక్రం,షేక్ కలీం,షేక్ ఆజాద్ మియా,యండి సాహెబ్ జాన్, ఇరుగుజాన్,నాగిళ్ళ శ్రీకాంత్,నల్ల గంతుల నాగరాజు,వైద్యం సునీల్ కుమార్,స్వామి,ఇరుగు అబ్రహం,ఎడవల్లి సంతోష్,షేక్ తాహెర్, తదితరులు పాల్గొన్నారు

# తొలి ప్రజావిజయోత్సవ సభ ఫెయిల్

అవి విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు

బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్టగాని శ్రీకాంత్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి : హన్మకొండ నవంబర్ 20



హన్మకొండలో నిన్న జరిగిన ప్రజా విజయోత్సవ సభ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా విజయోత్సవ సభ అనే పేరుతో జరిగిన సమావేశం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజా విజయోత్సవ సభ అని పెట్టి ప్రజల దృష్టిని మరిచే విధంగా సంబందం లేకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించడం సిగ్గు చేటు అని బీజేవైఎం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కట్టగానే శ్రీకాంత్ గౌడ్ ఖండించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు గమనిస్తున్నారు మీ మాయల ఫకీరు మాటలు ఇంక నుండి చెల్లవు జాగ్రత్త అని హెచ్చరించారు మీరు ఎన్నికలలో మీరు చేసిన వాగ్దానాలు ప్రజలు మర్చిపోలేదు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమం సమయంలో నువ్వు ఎక్కడున్నవ్.ఏనాడైనా జై తెలంగాణ అని నినదించినవా మీరు చేసిన ఉద్యమాలేంటి...?తెలంగాణ సాధన కోసం పోరు యాత్ర చేసింది కిషన్ రెడ్డి పార్లమెంటులో బిల్లు పాస్ కావాలని నిరాహార దీక్ష చేసింది కిషన్ రెడ్డి నాడు జేఏసీలో భాగంగా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నది కిషన్ రెడ్డి అప్పుడు తెలంగాణ కోసం ఉద్యమాలు చేస్తే నువ్వు సమైక్యాంధ్ర కోసం సహకరించిన విషయం మరచిపోయావా. ఎండకు ఆ గొడుగు పట్టే రకం నీది... ఎక్కడ అవకాశం ఉంటే నీతి నిజాయితీ, నైతిక విలువలకు పెద్దపీట వేసే మీకు కిషన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు విమర్శలు మానుకొని తెలంగాణ గడ్డమీద సోనియమ్మ సంతకాలతో ఇచ్చిన హామీలను నిలబెట్టకపోతే వచ్చే ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని కూల్చడము నిలబెట్టడమో ప్రజలే నిర్ణయిస్తారని శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నవంబర్ 20/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( కొత్తగూడెం) అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించారు.స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో కూడా ప్రతిజ్ఞ చేశారు.మేము ఎలాంటి మత్తు పదార్థాలను ఉపయోగించము.మరియు వాటి అమ్మకం, రవాణా మరియు తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాలుపంచుకోము. పై విషయాల్లో మేము, మా తోటి విద్యార్థులు ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు మా వంతు కృషి చేస్తాం.ఇంటర్ నెట్ మాధ్యమాన్ని వ్యక్తి గత మరియు సామాజిక వికాసానికి మాత్రమే ఉపయోగిస్తాము. ఇంటర్ నెట్ నందు అశ్లీల మరియు అసభ్యకరమైన విషయాల నుండి దూరంగా ఉంటూ, తోటి విద్యార్థులను కూడా వీటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తాం.మేము మా తోటి విద్యార్థులను ఎలాంటి హింసకు గురి చేయుము. మరియు ప్రతి ఒక్కరి వ్యక్తి గత స్వేచ్ఛను గౌరవిస్తాం.పిల్లల పై లైంగిక వేదింపులు నేరంగా భావిస్తున్నాం. మేము మా వ్యక్తి గత భద్రతా గురించి అప్రమత్తంగా ఉంటూ , ఇతరుల రక్షణకు తోడుగా ఉంటాము. ఎలాంటి లైంగిక వేదింపులు నా దృష్టికి వచ్చినా మేము భయపడకుండా ఫిర్యాదు చేస్తాం ఇట్టి విషయాలు పట్ల ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరిస్తామని నా కుటుంబం పాఠశాల, సమాజం, తెలంగాణ రాష్ట్రం మరియు నా మాతృభూమి భారతదేశం గర్వించే లా ఉంటాం అని విద్యార్థులు ఆరాధ్య, తెలుగు లో, ఇంగ్లీష్ లి హిమ వర్షిని, సీమా నౌషిన్. ఉర్దూ లో. ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, నీలా నుసరత్, విజయలక్ష్మి, సరస్వతి, సల్మా తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర జెండాను ఆదరించండి

ప్రజా పోరాటాలను బలపరచండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :20 ఎర్ర జెండాను ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సిపిఎం నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా 21 వ మహాసభల సందర్భంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా నల్గొండ మండలం అన్నారెడ్డి గూడ గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున పాల్గొని మాట్లాడుతూ నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 2'3'4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా ఏళ్లు గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదని అన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించే సొరంగ మార్గాన్ని పూర్తి చేయడంలో పాలకులు విఫలం చెందారని వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరానికి నిరం అందించాలని డిమాండ్ చేశారు .పాలకులు మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, తగిన నిధులు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని మరియు బీసీ కులగనన ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాలు రూపొందిస్తున్నామని ఈ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నాగార్జున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, సిపిఎం మండల కార్యదర్శి నలుపురాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, కొత్త అంజయ్య, భక్తుల వెంకన్న ,చంద్రశేఖర్, బొందయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు 2500 ఇవ్వాలి

పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 20



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న నిర్ణయాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చిందని కానీ అవి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. మహిళలు ఏకమై తిరగబడితే ప్రభుత్వాలు గాల్లో కొట్టుకుపోతాయని అన్నారు. ప్రజలు తిరగబడక ముందే వాగ్దానాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దగ్గర ప్రభుత్వ అధికారులు గాలికొదిలేసారని ఏ ఒక్కరూ ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. జిల్లా అధికారులకు నుండి మండల స్థాయి అధికారుల వరకు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. ఎక్కడ ప్రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించడం లేదని దీనివలన ప్రజా పాలన స్తంభించిపోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక వనరును మద్యమే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుందని ఎక్కడ చూసినా గల్లి గల్లికి బెల్ట్ షాపులు వెలిశాయని మద్యం ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మద్యం విచ్చలవిడి తన వలన నేరాలు పెరిగిపోతున్నాయని మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు కారణం మద్యమేనని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళా బిల్డింగులు కట్టడగానే సరిపోదని మహిళా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వము నేటికి రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలనే డిమాండ్ చేశారు. మహిళల పౌష్టిక ఆహారం అందాలంటే ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం కావాలన్నారు. పెరుగుతున్న ధరల వలన తినలేని కొనలేని స్థితి ఏర్పడిందని ప్రతి వస్తువుల ధరలు నియంత్రణ లేదని ప్రభుత్వం ఉందా లేదా అనే విధంగా ప్రజలు భావిస్తున్నారని తీవ్రమైన వ్యతిరేకత రాకముందే సక్రమంగా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ చనబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, తుమ్మల పద్మ, కారంపూడి ధనలక్ష్మి, మహమ్మద్ సుల్తానా, దామెర లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు అరుణ, ఉమా రాణి, కౌసల్య ,జంజిరాల ఉమా, భక్త పద్మ, పార్వతమ్మ, చనబోయిన సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాలలో 650 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి భూమి పూజ

హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





బుధవారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ ఐబీ స్థలంలో మాతా శిశు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణంకు గురువారం భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క హాజరవుతున్నట్లు తెలిపారు. 650 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిని భవిష్యత్తు లో 1200 పడకల స్థాయికి తీసుకువెళ్తానని అన్నారు. ఆసుపత్రి నిర్మాణంకు 360 కోట్లు అవసరం కాగా బడ్జెట్ లో 50 కోట్ల రూపాయలు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సూపర్ స్పెషాలిటీ కాదని మాతా శిశు ఆసుపత్రి నిర్మాణంకు అనుమతి ఉందని బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ రావు ఆరోపించడం ఆయన అవగాహన రాహిత్యంకు నిదర్శనమని అన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కూడా అనుమతి ఉన్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. మంచిర్యాల ను ఉత్తర తెలంగాణ కు తలమానికంగా మెడికల్ హబ్ చేస్తానని భరోసా ఇచ్చారు. నాలుగు తరాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని అన్నారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం చేసి తీరుతానని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా ప్రజలు ఆసుపత్రి భూమి పూజ క్రతువుల్లో భాగస్వాములు కావాలని కోరారు.

## మోడీ హామీలు ఏమయ్యాయి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎక్కడ అమలు చేసారని ప్రేమ్ సాగర్ రావు ప్రశ్నించారు. తాను గెలిచిన పది నెలల్లోనే హామీలు అమలు చేయలేదని విమర్శలు చేసే ముందు నరేంద్రమోదీ ఇచ్చి కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంకు డబ్బు పంపిణీ ఏమైందని నిలతీశారు. బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి గనులు ప్రయివేటు పరం కాకుండా సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే గొప్పోడివి కావని హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లితండ్రుల జ్ఞాపకార్థకంగా వాటర్ క్యాన్లను పంపిణి

కొత్త రామచందర్ యాదవ్
వలిగొండ నవంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో తల్లిదండ్రులైన కీర్తిశేషులు కొత్త పెద్దులు, బుచ్చమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటాపురం గ్రామానికి చెందిన. భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అధ్యక్షత వహించగా జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్త రామచందర్ యాదవ్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వెంకటాపురం గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం ద్వారా సేవా కార్యక్రమాలు చేయడానికి మును ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు కొత్త రామచంద్ర యాదవ్ చేసే సేవా కార్యక్రమాలను సహకారం అందించాలని గ్రామ ప్రజల్ని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని 70 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మన బీబీనగర్ దగ్గర గల ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. మోడీ చేసిన ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలని వివరిస్తూ గ్రామాలలో రోడ్లు, మంచినీటి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, మరుగుదొడ్ల వ్యవస్థని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిరుపేదలు ప్రజలకు అందించడం జరిగిందని అదేవిధంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్రం అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలని కోరారు. కొత్త రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి పేరు మీద 400 మంచినీటి క్యాన్లను గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి ఒక క్యాన్ చొప్పున అంద చేస్తున్నానని మును ముందు గ్రామానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొత్త నరసింహ, భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ బందారపు లింగస్వామి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సి. ఎన్. రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల యాదిరెడ్డి, సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు సీలోజు శ్రీరాములు, కణతాల అశోక్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేశం, ఎలగందుల రవీందర్, నాగయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రజా గొంతుక పెబ్బేర్




పెబ్బేరు ఉమ్మడి మండలంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం విస్తృతంగా పర్యటించారువరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు, శ్రీరంగాపురం మండల పరిధిలో శ్రీ రంగాపూర్,నాగరాల గ్రామాల్లో,పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిల్ల లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రైస్ మిల్లులను సందర్శించిన కలెక్టర్ శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అల్ హాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ సప్తగిరి ఇండస్ట్రీస్ ను కలెక్టర్ సందర్శించారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఆరా తీశారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం సరిగ్గా ఉంటుందా లేదా అని చెక్ చేశారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపాలని సూచించారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా ట్రక్ షీట్ ఫోటో పంపాలన్నారు.ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలన్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తాసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# 15 నెలలైనా జాబ్ చార్ట్ ఊసే లేదయే

కాగితాలపై కలం పెట్టనీయకుండానే నెల నెలా జీతాలు అందజేత ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్, కోదాడ రెవిన్యూ డివిజన్లలో జాబ్ చార్ట్ ఇవ్వకుండానే నెల నెలా జీతాలు మాత్రం ఇస్తున్నారు. వీఆర్ఏలుగా పనిచేసిన వారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వము 2023 ఆగస్టులో పర్మినెంట్ చేసి రికార్డు అసిస్టెంట్లు గాను జూనియర్ అసిస్టెంట్లు గాను ప్రమోషన్లు కల్పించి 15 నెలలైనా జాబ్ చార్ట్ ఊసే అధికారుల నిర్లక్ష్యానికి ఆశ్చర్యమేస్తుంది. 15 నెలలుగా రోజూ ఆఫీసుకు వచ్చి పోవడమే తప్పా నేటి వరకు వారికి సెక్షన్లు కేటాయించి వారి చేత పని చేయించుకున్న దాఖలాలు లేదంటే రెవిన్యూ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు,నలుగురు రికార్డ్ అసిస్టెంట్లకు నేటి వరకు సెక్షన్లు అప్పజెప్పకుండా ఖాళీగా కూర్చోబెట్టడం ఒక విడ్డూరమయితే స్థానికంగా పనిచేస్తున్న ఒక జీరాక్స్ సెంటర్ యజమాని తహసిల్దార్ కార్యాలయంలో అన్ని తానే ధరణి రిజిస్ట్రేషన్ల నుండి ప్రజలకు కావలసిన ప్రతి పనిని తానే మీదేసుకొని చేస్తుంటే అధికారులు సహకరించడం మరో విడ్డూరం. జీరాక్స్ సెంటర్ యాజమాని నుండి ముడుపులు అందడంతోనే ఆయన పనులు చకచకా అయిపోతున్నాయని ఆరోపణలున్నాయి.ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు ఆర్ఐ లతోనే కార్యాలయంలోని అన్ని పనులు చేయిస్తుంటే ఉద్యోగాలు పొంది 15 నెలలుగా జీతాలు పొందుతూ రిజిస్టర్లలో సంతకాలు చేస్తూ కాగితాలపై కలం పెట్టనియకుండా వారిని ఎందుకు తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా కూర్చోబెట్టారో అంతు బట్టని భేతాళ ప్రశ్నగా మారింది. ఇదే విధంగా నియోజకవర్గంలోని పాలకీడు నేరేడుచర్ల మండలాల లోనూ కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలంలోనూ కొనసాగుతున్నా డివిజన్ స్థాయి అధికారులకు తెలియకపోవడం శోషనీయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలాలలో రికార్డ్ అసిస్టెంట్ల చేత పని చేయిస్తారో లేదో వేచి చూడాలి.

# ఉత్పత్తులు గణం సరైన ఆహారమే గగనం ఈట్ రైట్ ఫుడ్ సర్వేలో వెల్లడి

ప్రజా గొంతుక

నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ జాతీయ సదస్సులో శ్రవణ్ కు అభినందనలు ఆహార ఉత్పత్తులలో మన దేశం గణనీయమైన పురోగతి సాధిస్తున్నప్పటికీ వివిధ వర్గాలకు కల్తీ లేని, ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం మాత్రం గగనం గానే ఉందని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, అన్నారు సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు, చక్రపాణి ఆధ్వర్యంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, తో కలిసి అక్టోబర్ 14 నుండి ప్రభుత్వ గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో వివిధ ప్రాంతాల్లో ఈట్ రైట్ ఫుడ్ అనే అంశంపై నిర్వహించిన సర్వే రిపోర్టును జాతీయ వినియోగదారుల సదస్సులో సమర్పించి మాట్లాడారు బుధవారం సర్వే రిపోర్ట్ లోని అంశాలను నెక్కొండలో స్థానిక పాత్రికేయులకు వెల్లడించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న వ్యవసాయ విధానాలతో ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్నప్పటికి పేద మధ్యతరగతి ప్రజలకు ఇప్పటికీ ఆరోగ్యకరమైన సరైన ఆహారం అందడం లేదని అన్నారుమన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదన్నారు ఈ రీజన్తో ఏడాదికి ఎంతమంది చనిపోతున్నారంటేఆహార రంగంలో దేశం పురోగమిస్తోందని అయితే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదని పలు గణాంకాల ద్వారా తెలుస్తోందన్నారు మన దేశంలో 70 శాతం మందికి సరైన ఆహారం లేదని ఈ కారణంతో ప్రజలు ప్రాణాంతక రోగుల బారిన పడి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఓ వైపు పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన అనంతరం ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపించిదని పేద దేశాలు మరింత పేద దేశాలుగా మారిపోయాయన్నారు మొత్తం ప్రపంచ జనాభాలో 42శాతం మంది ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఇక భారతదేశంలో అయితే 71 శాతం మంది ప్రజలకు సరైన పోషకాహారం లభించడం లేదని తెలుస్తోందన్నారుఫలితంగా మధుమేహం శ్వాసకోశ వ్యాధి క్యాన్సర్ గుండె జబ్బులు వంటి ఆహార ప్రమాద సంబంధిత వ్యాధులతో ఏటా 1,7 మిలియన్ల మంది మరణిస్తున్నారన్నారుసెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ సి ఎస్ ఇ 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్మెంట్ నివేదిక ప్రకారం ఆహారంలో పండ్లు కూరగాయలు ధాన్యాలు ఆరోగ్యకరంగా లేకపోవడంతో పాటు ప్రాసెస్ చేసిన మాంసం ఎర్ర మాంసం చక్కెర పానీయాలు అధికంగా ఉండటం వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారుఒక వ్యక్తి తక్కువ బరువు లేదా అధిక బరువు కలిగి ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారం లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణంగా మారుతోందని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు ఈనివేదిక ప్రకారం ఆహార వ్యవస్థలు పద్ధతులు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలకు పాల ఉత్పత్తి ధాన్యాల ఉత్పత్తిలో నీరు నత్రజని భాస్వరం ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయన్నారుగత సంవత్సరం వినియోగదారుల ఆహార ధరల సూచిక 327 పెరుగుదలను నమోదు చేయగా వినియోగదారుల ధరల ఇండెక్స్ 84 పెరిగిందని సి ఎస్ ఈ అనుబంధంగా ఉన్న పర్యావరణ వేత్త రిచర్డ్ మోహపాత్ర ప్రకటించడం రోజు రోజుకీ తినే ఆహారపదార్థాల పెరుగుదల భారీ నుంచి అతిభారీగా పెరుగుదల తీవ్రతను చాటుతోందన్నారు మనం తినే ఆహారం ఆరోగ్యకరంగా ఉండడం లేదన్నారు దేశంలో పోషకాహార లోపం తీవ్ర స్థాయిలో ఉందని దీని వలన మన దేశంలో దాదాపు మూడొంతుల మందికి సరైన పోషకారం లేదని ఫలితంగా ఆహార సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య క్రమేపి పెరుగుతుందన్నారు ఏటా 17 లక్షల మంది మరణిస్తున్నారని చెప్పారు రాజ్యాంగబద్ధంగా వినియోగదారులకు సంక్రమించిన ఎనిమిది రకాల హక్కులలో సరైన ఆహారం పొందే హక్కు కూడా ఉందన్నారు ఇందుకోసం ప్రభుత్వాలు వినియోగదారుల సంఘాలు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పని చేయాలని అన్నారుఆహార కల్తీ నిరోధక చట్టంలో మరిన్ని సవరణలు రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ నివేదిక సమర్పించారు ఈ సందర్భంగా సీసీఐ జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు, చక్రపాణీలు, శ్రవణ్ కుమార్ ,కు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు

# జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరకి క్యాడర్స్ ఫిక్స్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కు చెందిన ఎన్. హెచ్. ఎం.అల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పత్రిక ప్రకటనలో కోరారు. నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వైద్యులను రెగ్యులర్ చేసిన విధంగానే ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో రోజు రోజుకు పని భారం పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జనాభాకు అనుకూలం ఒక వైద్య పోస్టులతో పాటు అన్ని క్యాడర్ పోస్టులను పెంచి పని భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఆల్. క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్స్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని , ఉద్యోగితోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా మూలవేతనం చెల్లించాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎస్.హెచ్.ఎం. ఉద్యోగులను క్యాడర్ వైస్ గా విలీనం చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని,సంవత్సరానికి ప్రతి ఒక్కరికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని, 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ ప్రకటించి వారికి నెలకు పెన్షన్ 25 వేల రూపాయలు ఇవ్వాలి, దేశంలో పలు రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేశారు రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్ర లు హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర ఒడిస్సా, చేశారు. అదే మాదిరిగా అల్ క్యాడర్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని హెచ్ఎం అల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

# నిరుపేద అమ్మాయికి రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్,/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామములో తల్లిదండ్రులు కోల్పోయి న కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి చెందిన నిరుపేద అమ్మాయి వంగూరి అనూషకు రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ రెడ్డి సహకారంతో 15వేల రూపాయలు ఈరోజు రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఎ ఖయ్యూము, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ ట్రస్టు నిరుపేద కాంగ్రెస్ కుటుంబాలకు అపన్న హస్తం లా ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు , ట్రస్టు కోశాధికారి నల్ల నర్సింహ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయ రామచంద్ర మండల కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య సామకూర రాజయ్య, నందగిరి యాదయ్య,గుండెబోయిన ఐలయ్య,,బద్రి గాలయ్య బద్రి బాలరాజు,వంగూరి సునీల్ వంగూరి సదా పాశం జానీ తదితరులు పాల్గొన్నారు,

# మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

సంచలనాల కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలకు దోహదపడే కథనాలతో మీడియా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం వలిగొండ రోడ్డులోని ఎస్ ఎం రెడ్డి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన చౌటుప్పల్ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ ప్రజల పక్షపాతిగా వ్యవహరిస్తూ, మీడియా స్వేచ్ఛగా తన బాధ్యతల్ని నిర్వర్తించేందుకే ఫోర్త్ ఎస్టేట్ గా పిలువ బడుతోందని ఆయన స్పష్టం చేశారు. అయితే సమాజ శ్రేయస్సు కోసం గతంలో మీడియా పోషించిన పాత్రకు, ప్రస్తుతం పోషిస్తున్న పాత్రకు ఎంతో తేడా ఉందన్నారు. వ్యాపార కోణంలో మీడియాను కొనసాగిస్తే ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా సమాజానికి మేలు చేయలేరని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా పురుడు పోసుకోవడం శుభ పరిణామమే అయినప్పటికీ, ఆ స్వేచ్ఛను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం సహించరానిదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ తన వంతు కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య పథకం, ఇంటి స్థలాలు, ఇండ్లు అందించే దిశలో కృషి చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె విరాహత్ అలీ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తున్న ఏకైక సంఘం తమదేనన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో యాభై యేండ్ల నుండి క్రియాశీలక పాత్ర పోషిస్తూ, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా కొనసాగడం మీడియా రంగానికి శుభపరిణామమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం తమ సంఘం కృషి చేస్తున్నట్లు విరాహత్ స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పాత్రికేయులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మల్లేశం, జర్నలిస్టుల ఆరోగ్య కమిటీ సభ్యులు జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి, సీనియర్ రిపోర్టర్లు సుర్కంటి మహేందర్ రెడ్డి, పందుల నరసింహ, చిదుగుళ్ల జంగయ్య గౌడ్, దొడ్డి రాములు, ఉబ్బు లింగస్వామి, దోనూరు జగన్ రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, బొమ్మ మల్లేష్, ఊదరి శ్యామ్ సుందర్, కొత్తోజు కుమారస్వామి, బుల్లోజు సందీప్, బొడిగె ప్రభాకర్, బోదుల నరేష్, సురివి కిరణ్, లింగా నాయక్, ఎండి రఫీ, చిలివేరు సంజీవ, కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు... పవర్ గ్రిడ్ ఇంజనీర్ గౌతమ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

400కేవి విద్యుత్ లైన్ ల క్రింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హై టెన్షన్ విద్యుత్ లైన్ల క్రింద ఉన్న పంట పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజనీర్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవి విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమాన్ పూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాలలో 400 కేవీ విద్యుత్ లైన్ల క్రింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు.పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం మానుకోవాలని గౌతమ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఆలయ పునః నిర్మాణానికి 1 లక్ష రూపాయలు వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రముఖ పర్యావరణ ప్రేమికులు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ళభూపతిరావు శ్రీమతి మంజులరాణి దంపతుల కుమారుడు డాక్టర్ గోళ్ళ వరుణ్ కుమార్ శ్రీమతి డాక్టర్ సౌమ్య దంపతులు (అమెరికా )వారి పెళ్లిరోజు సందర్భముగా శ్రీవారి ఆలయ పునః నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయలు విరాళం అందచేశారు,స్వామి వారు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాధించాలని కోరుకుంటూ శ్రీవారిసేవలో ఆలయకమిటి.వారిని అభినందించారు.




## ఘనంగా 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టిబాబు) పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ నగరంలోని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభా అనిల్ కుమార్(చిట్టిబాబు) బర్త్డే వేడుకలు పైడిపల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి.మిత్రుడు రేణికుంట్ల.ప్రమోద్ కుమార్ కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించిలిజన్ను అనిల్ కుమార్(చిట్టిబాబు)పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు డివిజన్ ప్రజలు మహిళలు పాల్గొని బాణసంచలు, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జన్ను.యాకుబ్,జన్ను.విక్కీ, జన్ను.వీరేష్.వీర.రవి,విజయ్(మాస్)తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికుల సమస్యను వెంటనే తీర్చాలి



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి.

ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం కరుణాపురం అధ్యక్షులు జిల్లెల్ల జాన్, గిన్నారపు మహేందర్, నల్ల స్వామి ఆధ్వర్యంలో భారీ సమ్మె ర్యాలీ నిర్వహించరు. ఈ ర్యాలీ కరనాపురం లోని ఫాదర్ కొలంభో విగ్రహం నుండి మొదలై బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు తరిపెల్లి చంద్రం మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకై కార్మికులంతా ఏకమై పోరాడాలని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులను వెంటనే వారి వారి రాష్ట్రాలకు పంపాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారి వల్ల తెలంగాణలో ఉన్న కార్మికులకు పని దొరకక పస్తులు ఉండవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. తక్షణమే ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులను వారి రాష్ట్రాలకు పంపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి రాస్తారోకలు వారిని పంపే అంతవరకు కార్మికుల హక్కులు నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలిపారు. కరుణపురం అధ్యక్షులు జిల్లెల్లా జాన్ ఆద్వర్యం లో జరిగింది. బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్రా అధ్యక్షులు దరిపెల్లి చంద్రం ,ఉపద్యక్షులు బస్కే దశరతం, ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, కార్యదర్శులు తొట్ల పరుసరములు, రసమల్ల కొమురయ్య, ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర నాయకులు బైరాపక సుధాకర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి భిక్షపతి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగల్ల కృష్ణ, స్థానిక నాయకులు చిట్యాల స్వామి, మైదాం ఉపేందర్, మిద్దపాక కొమురయ్య, దార రాజు తదతరులు పాల్గొన్నరు.



## సంఘ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికిఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ఇటీవల ప్రమాదవశత్తు మృతి చెందిన శివకుమార్ కుటుంబాన్ని అతని సహా ఉద్యోగులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఉప్పల్ సమీపంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన సంఘ్ ఉద్యోగి శివకుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందె. ఈనెల 15న శివకుమార్ మృతిచెందగా మంగళవారం మృతుడి స్వగ్రామం మల్కాపల్లి గ్రామానికి వెళ్లిన సహా ఉద్యోగులు సంఘ్ సభ్యులు మృతుడి భార్య జ్యోతి కి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శివకుమార్ మృతి బాధాకరమని భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా సంఘ్ అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడేది కేవలం సంఘ్ మాత్రమే అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు సభ్యులు డిప్యూటీ డిఎస్ చింతా మురళి సిడబ్ల్యుసి సభ్యులు వెంకటనారాయణ జమ్మికుంట బ్రాంచ్ సెక్రటరీ నర్సింగరావు, చైర్మన్ ఎన్ రవి, వర్కింగ్ చైర్మన్ హరిబాబు, అసిస్టెంట్ సెక్రటరీ లు ఓ రాజకుమార్, జి సంతోష్, కాజీపేట ఆపరేటింగ్ బ్రాంచ్ సెక్రటరీ ముస్తాఖ్ హుస్సేన్ తో పాటు అసిస్టెంట్ హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ హాస్పిటల్ లో ఆకస్మిక తనఖీ నిర్వహించిన... వైద్య అధికారి

డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి పెద్దపల్లి టౌన్ యందలి వీరాజ్ హాస్పిటల్ మరియు రెహమాన్ డెంటల్ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యొక్క ధరల పట్టికను, డాక్టర్ వివరాలు, సిబ్బంది వివరాలు, బయో మెడికల్ మేనేజ్మెంట్, శానిటేషన్, ఈక్విపమెంట్స్, రికార్డ్స్ పరిశీలించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేసుకొవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో పాటు డాక్టర్ బి. శ్రీరాములు, డిప్యూటీ డి. ఎమ్.ఎచ్.ఓ. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు విద్యుత్ సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అంగన్వాడి సెంటర్లకు విద్యుత్ సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 700 పైగా అంగన్ వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, ఫ్యాన్, లైట్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, ఈ పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని, ప్రైవేట్ అంగన్వాడి భవనాలలో సైతం ఈ వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక మీటర్ల ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన నిధులు కలెక్టరేట్ నుంచి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు రెండు ఫ్యాన్ లు, 3 ట్యూబ్ లైట్లు , ఫ్లగ్ పాయింట్, వైరింగ్ మొదలగు ఏర్పాట్లు కూడా స్థానిక ఎలక్ట్రీషియన్ తో చేయించాలని, దీనికి అయ్యే ఖర్చు ప్రతిపాదనలు నవంబర్ 30 నాటికి సమర్పిస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ దురుద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బుధవారం సంగెం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.....

ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





రైతులను ఒప్పించి మామునూర్ ఎయిర్ పోర్ట్ కు క్లియరెన్స్ లకు కృషి చేయడం జరిగిందన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే టెక్స్టైల్ పార్కును సందర్శించి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేశానన్నారు.గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాలని, ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నరు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి గారు మాట్లాడిన తీరు ప్రజలను తప్పు దారి పట్టించేలా ఉందని, ఒక ప్రణాళిక ప్రకారం విమర్శలు చేస్తున్నారని అన్నారు.టెక్స్ టైల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నామని, ఆరోగ్య కేంద్రం మంజూరి చేయడమే కాకుండా, ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైనదని తెలిపారు.టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన వారికి 863 ఇందిరమ్మ ఇండ్లు ను 43.51 కోట్లతో మంజూరు చేసామని, కూడా లే అవుట్స్ కి 2.17 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు.టెక్స్టైల్ పార్క్ ఆవరణలో వాటర్ లాగింగ్ అవుతుంది, అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే నాలా అభివృద్ధికి 160.92కోట్లు ఒకేసారి మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎయిర్ పోర్ట్ రావడం వల్ల పరిశ్రమలు వస్తాయని, దాని చుట్టుపక్కల గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందని, గ్రామాలలోని నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

## ఆంటీ మైక్రోబియల్ రిజిస్టన్స్ పై అవగాహన...ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రతిజ్ఞ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను 18 నుండి 24 నవంబర్ 2024 పురస్కరించకుని డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి ఆదేశాలతో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ఆయుష్మాన్ భారత్ మందిరములు అనగా సబ్ సెంటర్లలో ఆంటీ మైక్రోబియల్ రిజిస్టన్స్ కార్యక్రమం పై అవగాహనలో భాగంగా అనవసరంగా యాంటీబయాటిక్స్ ఉపయోగించమని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సంబంధిత మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ,, అనవసరంగా ఆంటీబయాటిక్స్ వాడవద్దని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ వాడవద్దని అలా వాడిన యెడల శరీరంలో రెసిస్టెన్స్ వస్తుందని తిరిగి యాంటీబటిక్స్ వాడిన పనిచేయవని అన్నారు. దేవునిపల్లి జాతర యందు నిర్వహించుచున్న ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ల పరిశీలన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి కిరణ్ కుమార్ దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేశారు మరియు ప్రజలకు ఆరోగ్య విషయంలో ఇబ్బంది కాకుండా తగిన సూచనలు చేశారు.

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలకు అధికార యంత్రంగానికి మీడియా మిత్రులకు కృతజ్ఞతలు

**ప్రజాగొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:**




హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా (డీసీసీ భవన్)కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడిన హనుమకొండజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వర్దన్నపేట ఎమ్మెల్యే శ్రీ %ఖ=% నాగరాజు, పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు శ్రీ కడియం కావ్య గారు,ఎమ్మెల్సి బస్వారాజు సారయ్య గారు,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు...ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు,అధికార యంత్రంగానికి,మీడియా మిత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్న.నిన్న జరిగిన సభ ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్త రూపం దాల్చబోతుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.సభ ప్రారంభానికి కొద్ది నిమిషాల క్రితం కూడా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు ప్రకటించారుగతంలో నగర మేయర్ గారిని ఏ ఒక్క నియోజవర్గానికి తిరగనివ్వకుండా 50 కోట్ల నిధులు ఉంటే 200 కోట్లకు శంకుస్థాపనలు చేసిన ఘనత గత నేతలది.మీరు చేసిన పాపానికి ఇప్పుడు అప్పులు మరియు వడ్డీలు కట్టడానికి ఇబ్బంది పడుతున్నాం,మీరు చేసిన ఘనత వలన మా హయాంలో టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్ లు రాలేని పాపాన పోయారు.ఇప్పటికి సిగ్గులేకుండా ఈ రోజు కొన్ని కుక్కలు మీడియా సమావేశం పెట్టి మొరుగుతున్నాయి.ఏమి తెచ్చారని అడుగుతున్న మీకు నిన్నటి నిధుల జీఓ లను చదివే కనీస జ్ఞానం లేకపాయే.పల్ల నువ్వు చదువుకున్న జ్ఞానివో కదా నీకైనా అర్థమవడం లేదా.కళ్ళున్న కబోదలు,చెవులున్న చాటవలు ఈ రోజు మాట్లాడుతుంటే నవ్వొస్తుంది.మీ జీవితకాలంలో కూడా తీసుకురాలేనన్ని నిధులను ఈ రోజు ప్రజా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు అందించారు.నోటిఫికేషన్ లతో సరిపెడితే ఇబ్బందుల్లో ఉన్నాకూడా ఎటువంటి సమస్యలు రాకుండా పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించి ఘనత మాది.నాడు పార్లమెంట్ ఎన్నికల్లో హనుమకొండ చౌరస్తాలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ నిధులు,వరంగల్ నగరానికి అండర్ డ్రైనేజీ కోసం నిధులను కేటాయించారు.పొద్దున్నలేస్తే భూ కాబ్జాలతో నగరాన్ని భ్రష్టు పట్టించిన దొంగలు మీరు.ఫీజు రీయింబర్సుమెంట్స్ ఇవ్వలేదు,ఆరోగ్యశ్రీకి నిధులు మంజూరు చేయలేదు రెంటికి మా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.మీ కమిషన్ ల కోసం నాడు కాంట్రాక్టర్ లను ఒత్తిడి తీస్తే వాళ్ళు పనులను ఆపింది వాస్తవం కదా.వరంగల్ ప్రజలారా ఈ తెలంగాణ అభివృద్ధి ద్రోహులను తరిమికొట్టాలి,వీళ్ళలో పద్ధతి మార్చుకునే తత్వం లేదు.బిల్లరంగా పంపిణీ స్క్రిప్ట్ అందరూ బాగా చదివారు.బూతులతో రాజకీయం చేస్తుంటే మిమ్మల్ని మీ ఇళ్లలో అన్నం ఎలా పెడుతున్నారో అర్థం కావడం లేదు.సాక్షాత్తు భద్రకాళి అమ్మవారి సన్నిధి చెరువును శుద్ధి చేసి అభివృద్ధి చేయాలని మేము సంకల్పిస్తే నీటి విడుదలకు అడ్డు పడుతూ అభివృద్ధి వ్యతిరేక శక్తులుగా నిలిచారు ఏమి చేయకుండా కాలయాపన చేయడం,సెంటిమెంట్తో పబ్బం గడపడం తప్ప మీరు చేసింది,చేసేది ఏమీ లేదు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు,విద్రోహులు ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు మాత్రమే.నిజమైన తెలంగాణ ద్రోహులు మీరు,ఉద్యమం పేరిట ఎంతో మంది విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న తెలంగాణ సంఘా విద్రోహక శక్తులు మీరు.మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క తెలంగాణ అమరుడికి ఇంటికి పోయి పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా శవాల మీద రాజకీయాలు చేసి ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతున్నారు.ఎన్నికలు లేకున్నా కూడా నిన్న ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులను కేటాయించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వరంగల్ ప్రజలు జీవితంగా రుణపడి ఉంటాం మీ వెకిలి మాటలకు పిచ్చి చేష్టలకు త్వరలోనే మంచి మెంటల్ దవాఖానలో వేయడం ఖాయం.మీ ఓటమి వలన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కెటిఆర్ కవిత హరిష్ ల ఉద్యోగాలు కోల్పోయారు తప్పా ఏమీ అనర్దాలు జరగలేదు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కుచన రవళి,అనిల్ కుమార్ కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్ ,సయ్యద్ విజయ శ్రీ రాజాలి,మామిండ్ల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అజీజ్,ఎంపీ ఆనంద్,జిల్లా నాయకులు కౌటిల్ రెడ్డి ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగరాజు, బోడ డిన్న,నాయకులు స్రవంతి,క్రాంతి భరత్,రమేష్,వంశీ,బిలాల్, జ్ఞానేశ్వర్, రహీమున్నిసా బేగం, మండల సమ్మయ్య మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## మాలలసింహగర్జననువిజయవంతం చేయండి

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం

సి సి సి గెస్ట్ హౌస్ లో డిసెంబర్ 1వ హైదరాబాద్ ఫేరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా లోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని అని అన్నారు. మాలల ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం లక్షలాది మందితో ఈ యొక్క సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటారని, అదే విధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన చలో హైదరాబాద్ లో స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలాదిగా తరలివచ్చి ఈ యొక్క సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...
అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏ. ఈ . లు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
గురువారం 21 నవంబర్ 2024

# లగచర్ల ఘటనలో అమాయక లంబాడీలను బలి పశువు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ

దాడి ఘటనకు ముఖ్య సూత్రధారి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలి గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్, వ్యవస్థాపకులు డాక్టర్ వెంకటేష్ చౌహన్అమాయక గిరిజన ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి – గిరిజన సంఘాలు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-







వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ లగచర్ల, పరిసర గ్రామాలకు సంబంధించిన భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ చేసే ప్రక్రియను గత కొంతకాలంగా పని చేస్తుంది, నవంబర్ 11న జరిగిన అధికారుల మీద జరిగిన దాడిలో అమాయక గిరిజనులను రెచ్చగొట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అనుచరులు, కలెక్టర్, అధికారులు గ్రామానికి వచ్చే సమయంలో గిరిజన ప్రజలను రెచ్చగొట్టి దాడిలో పాల్గొనేటట్టు చేయడం జరిగింది.దాడి జరగక వారం ముందే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గ్రామ ప్రజలతోని అధికారులు వచ్చిన రాజకీయ నాయకులు ఇచ్చిన వారిపై దాడి చేయాలని బహిరంగంగా చెప్పడం జరిగింది.అంటే దాడి వెనుక కచ్చితంగా రాజకీయ కుట్ర కోణం దాగివుంది అనే విషయం అర్థమవుతుంది.గ్రామాలకు సంబంధం లేని వాళ్ళు భూమిలేని వాళ్ల ఈ ఘటనలో ముఖ్య పాత్ర పోషించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు గిరిజన ప్రజలను పోడు భూముల సాగు చేస్తుంటే ఫారెస్ట్, ఇతరుల అధికారులు చెట్టుకు కట్టేసి కొట్టిన గతంలో ఎప్పుడు స్పందించని వాళ్ళు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.డాక్టర్ ప్రీతి బాయి ఘటనలో ఇప్పటికీ ఆ కుటుంబానికి గతంలో చెప్పిన మాట నిలబెట్టుకోలేదు. హైదరాబాద్ నడిబొడ్డున మూడేళ్ల పసిపాపపై అత్యాచారం జరిగినప్పుడు కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. ఆ రోజున ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, మంత్రిగా ఉన్న కేటీఆర్ బాధిత కుటుంబాన్ని ఓదార్చలేదు. హైదరాబాదులో పోలీసుల అత్యుత్సాహంతో లక్ష్మీబాయి అనే గిరిజన మహిళను పోలీస్ స్టేషన్లోనే అకారణంగా చిత్రహింసలు పెట్టి కొట్టిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఇప్పుడు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ గిరిజన లంబాడి ప్రజలను ముందు పెట్టి రాజకీయంగా ప్రయోజనం పొందాలని కుట్ర చేస్తుంది. ఈ ఘటనలో గిరిజన లంబాడి ప్రజలను బలి పశువు చేస్తున్నారు.చేసి దాడి ఘటనలో ముఖ్య సూత్రధారైన కేటీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ వ్యవస్థాపకులు డా.వెంకటేష్ చౌహాన్ డిమాండ్ చేశారు. త్వరలోనే గిరిజన సంఘాల ప్రతినిధులతోని మేధావులతోని నిజనిర్ధారణ కమిటీ లగచర్ల,పరిసర ప్రాంతాల్లో వెళ్లి గిరిజన ప్రజలతోనే మాట్లాడుతామని అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అమాయక గిరిజన ప్రజలపై పెట్టిన కేసులను వెనుక తీసుకునేటట్టు అదే విధంగా భూములకు సంబంధించి ప్రత్యక్షంగా రైతులను పిలిపించి మాట్లాడాలని, మాజీ మంత్రి రవీందర్ నాయక్,తెలంగాణ గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, మాట్లాడుతూ గిరిజన రైతులకు తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతామన్నారు. అదేవిధంగా అమాయక గిరిజన రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్,రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు రవి నాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్, సురేష్ నాయక్,గిరిజన శక్తి ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నరేందర్ నాయక్,రాష్ట్ర నాయకులు బన్సీలాల్ నాయక్, నరేష్ నాయక్ నాయకులు ,గిరిజన శక్తి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి 24 వరకు ప్రపంచ మత్స్యకార దినోత్సవాలు

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో ఈనెల 21 నుంచి 24 వరకు మత్స్యకారుల దినోత్సవాలను నిర్వహిస్తామని తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ దగ్గర, ఐమాక్స్ థియేటర్ పక్కన జరగబోయే ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాలను స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ప్రారంభించనున్నారని తెలిపారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఫిష్ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలను ప్రదర్శిస్తారు. ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

## కుర్చీ వేసుకొని అభివృద్ధి చేస్తానన్న కేసీఆర్? ఎక్కడ..?

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలోని మహిళలందరినీ మహాలక్ష్ములుగా మార్చి, వారిని పూజించేలా చేస్తామని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.మహిళా సంఘాలకు ఏడాదిలో రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని, ఐదేండ్లలో లక్ష కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. “గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథంతో వడ్డీ లేని రుణాలు ఇచ్చింది. గత బీఆర్?ఎస్? సర్కారు ఆ రుణాలను గాలికొదిలేసింది. ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్ని వేల కోట్లయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉంది’ అని ఆయన తెలిపారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. “వరంగల్?లో కుర్చీ వేసుకుని కూర్చుని అభివృద్ధి చేస్తానని, ప్రజలు దావత్? ఇవ్వాలని నాడు కేసీఆర్? చెప్పిండు. కానీ.. ఆయన ప్రభుత్వం పైసా నిధులివ్వలేదు. దావత్? ఇద్దామంటే ఆయన కనిపించడం లేదు. రాష్ట్ర ప్రజలకు ఏం ఇచ్చారంటూ ప్రజా ప్రభుత్వాన్ని బీఆర్?ఎస్? నేతలు ప్రశ్నిస్తున్నారు.. ఇచ్చివన్నీ చెప్తే ఆ నాయకుల కండ్లు తిరుగుతాయి’ అని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మహిళా శక్తి జ్ఞాపికను బహూకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ స్టేడియం వేదికగా జరిగిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మహిళా శక్తి గొప్పతనాన్ని వర్ణిస్తూ ప్రత్యేకంగా తయారు చేయించిన జ్ఞాపికను అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు. ఈ చిత్రంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల రుణాలను గ్రౌండ్లింగ్ చేయాలని కార్పొరేషన్ ఈడీకి వినతి



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల రుణాలను గ్రౌండింగ్ చేయాలని, 2024u25 వార్షిక ప్రణాళికను ప్రకటించాలని,బ్యాంకర్స్ తో సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారులకు రుణాలను కార్పొరేషనే అందివ్వాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కార్పొరేషన్ %జుణ% బాలరాజు గారికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో నక్క ప్రశాంత్ మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట నవంబర్ 20



హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన నక్క ప్రశాంత్, తన స్నేహితుడు మొగ్గం నరేష్ తో హన్మకొండలో గ్లాస్ ఫిట్టింగ్ పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా గూడెప్పాడ్ క్రాస్ వద్ద డివైడర్ ను బైక్ డీకొనడంతో ప్రశాంత్ కు తలకు తీవ్రంగా గాయలవడంతో స్థానికులు అంబులెన్స్ లో ఎంజీఎం హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యలో నరేష్ స్వల్ప గాయాలతో బయటపడగా ప్రశాంత్ మృతి చెందాడు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం శవాన్ని పత్తిపాక గ్రామానికి పంపించారు మృతునికి భార్య వినీల, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు ప్రశాంత్ మృతితో తన కుటుంబ సభ్యుల శోకసంద్రంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి తన స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని జోహార్ ప్రశాంత్ అంటూ, అమర్ హే ప్రశాంత్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామస్తులు ప్రజలు యువకులు శోకసంద్రంతో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం..







పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి
ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

లింగాల గణపురం మండలం, జీడికల్ గ్రామంలో వీరాచల శ్రీ రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... తన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఈ ఆలయానికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు మంజూరు ఇచ్చానని, అందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మడేలయ్య స్వామి ఆశీస్సులు అందరి కుటుంబాలపై ఉండాలి





మడేలయ్య స్వామికి బోనాలు సమర్పించిన రజకులు...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య స్వామికి ఘనంగా బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు పూసాల అంజయ్య మాట్లాడుతూ,, ఐదేళ్లకోసారి నిర్వహించుకునే ఈ కార్యక్రమాన్ని ఈసారి కుటుంబ సభ్యులు కుల బందులతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు మడేలయ్య స్వామి ఆశీస్సులు అందరి కుటుంబాలపై ఉండాలని కుల బాంధవులతో కలిసి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటున్నామని అన్నారు. అంతకుముందు పూసాల గ్రామ పోచమ్మ వద్ద బోనాలు సమర్పించే కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దాసరి ఉష బుర్ర శ్రీనివాస్ లు పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పూసాల రాజేష్ పూసాల సాంబమూర్తి పూసాల రాజయ్య గోశాల స్వామి పూసాల చంద్రయ్య కొల్లూరి రవి ముస్కే రాజేశం పూసాల నారాయణ పూసల నరసయ్య పూసాల రాజు తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో మరియు పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి లో ఐకేపీ మరియు సింగిల్ విండోల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి పట్టణంలోని బందంపల్లి , తెనుగువాడ లో01 మరియు 33 వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 84.42 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ ల నిర్మాణాల కోసం స్థానిక కౌన్సిలర్ల తో మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసినాను ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సీలర్లు, సింగల్ విండో చైర్మన్, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, చీకురాయి గ్రామ ప్రజలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 23 తారీకున మాదిగల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఇన్చార్జి బొజ్జ సైదులు మాదిగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ఈనెల 23 తారీకున మాదిగల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సూర్యాపేట టౌన్ ఇన్చార్జి బొజ్జ సైదులు మాదిగ పిలుపునిచ్చారు పదో వార్డ్ లోనే ముఖ్యగర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాదిగలు ఆత్మగౌర సభను ఈ నెల 23 వ తారీఖున నల్లగొండలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ మాజీ మంత్రివర్లు మోత్కుపల్లి నర్సింలు మాదిగ మరియు మాదిగ ఎమ్మెల్యేలు కూడా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం సూర్యాపేట టౌన ఉండబడే వార్డులలో ఉండే మాదిగలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత వెంకన్న ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మాదిగ యువసేన మండల అధ్యక్షుడు చెరుకుపల్లి అర్జున్ మాదిగ, బోడ నాగరాజు మాదిగ, గుండ్లపల్లి సాయి, బొజ్జ సుమన్, ఉపేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నా అంటే నేనున్నా అంటున్న శివకుమార్

- అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేటమండలం ,కొన్నే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అచ్చిన బీరయ్య(70) కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను (5000)ఐదువేల రూపాయలు కోడూరు శివకుమార్ గౌడ్ఆర్థిక సాయం అందించినరు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి ఐలయ్య, కర్రే నరసయ్య, గవ్వల బిక్షపతి ,గవ్వల శ్రీను ,గుల్లల శ్రీశైలం ,తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో పుంద్ర దిలీప్ కరుణా రెడ్డి వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరుల కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కైసర్ ,గంధమల నరేందర్ వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, యాకం రెడ్డి మల్లారెడ్డి ,సిద్ధారెడ్డి ,కొమ్మురాజు దేవనూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలి

## హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు




ప్రజాగొంతుక న్యూస్ హుజూర్నగర్తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 2024 సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో సేకరించిన వివరాలు నమోదు చేసేందుకు ఆపరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో డేటా ఎంట్రీపై బుధవారం మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ శ్రీనివాసులు మాట్లాడుతూసర్వే పత్రాలను బయట వ్యక్తులకు ఇవ్వకూడదని గోప్యత పాటించాలని సర్వే వివరాలను పారదర్శకంగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ తహశీల్దార్ నాగార్జున రెడ్డి,డివిజన్ లోని ఇతర తహసీల్దార్లు, ఎంపిడివోలు, సూపర్ వైజర్లు, మున్సిపాలిటీ సిబ్బంది మాస్టర్ ట్రైనీలు, తహసిల్ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.